క్లుప్తంగా

పాఠశాల ఆకస్మిక తనిఖీ

చాపాడు : మండలంలోని లక్ష్మీపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి రవిశంకర్ తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ రిజిష్టర్లు, విద్యార్థుల హాజరుపట్టిక, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ టీచర్ జవహర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

చాపాడు : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీలు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా రూపొందించారని మండల విద్యాధికారి రవిశంకర్ పేర్కొన్నారు. స్థానిక మండల రీసోర్స్ కార్యాలయంలో బుధవారం ఏపీటీఎఫ్‌కు చెందిన డైరీ, క్యాలెండర్‌లను ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్‌సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఈఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ చాపాడు నేతలు రాజారెడ్డి, ఓవీ వరప్రసాద్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, బి.కిషోర్, ఎంవీ రామారెడ్డి, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫిరోజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్పీ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఎంఎస్పీ నాయకులు

మైదుకూరు : మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మైదుకూరులో నిర్వహించారు. కేక్ కట్ చేశారు. అనంతరం ఎంఎస్పీ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం మందకృష్ణ మాదిగ ఎంఎస్పీని స్థాపించారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కన్వీనర్ వెంకటేష్ మాదిగ, మండల ఇన్‌చార్జి సునీల్ మాదిగ, జయచంద్ర మాదిగ, విజయరాణి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి

బద్వేలు అర్బన్ : స్థానిక తెలుగుగంగ కాలనీలోని నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే అనాథ వృద్ధులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మున్సిపల్ వైస్‌చైర్మన్ వై.గోపాలస్వామి ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేయడంతో పాటు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా సంక్రాంతి సందర్భంగా వృద్ధులకు చీరలు, పంచలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు రవికుమార్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల గుమస్తాల సంఘం కార్యవర్గం ఎన్నిక





షరీఫ్‌వుద్దీన్ (ప్రెసిడెంట్) | గురుశేఖర్ (సెక్రటరీ) | సంజీవ్ (వైస్ ప్రెసిడెంట్)

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు న్యాయవాదుల గుమస్తాల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా ఆర్ఎస్ షరీఫ్‌వుద్దీన్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్ సంజీవ్, సెక్రటరీగా వై.గురుశేఖర్, ట్రెజరర్‌గా మునిశేఖర్, గౌరవ అధ్యక్షుడిగా ప్రభాకర్‌రావు, జాయింట్ సెక్రటరీలుగా రాహుల్, ఎస్ఎం బాషాలను ఎన్నుకున్నారు.

యాదవ సంఘం చేయూత



దివ్యాంగురాలైన మహిళకు ఆర్థిక సహాయం అందజేస్తున్న యాదవ సంఘం నాయకులు

బద్వేలు అర్బన్ : పుట్టకతోనే దివ్యాంగురాలై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ నిరుపేద యాదవ కుటుంబానికి చెందిన మహిళకు యాదవ సంఘం నాయకులు బుధవారం రూ.51 వేలు నగదును అందజేశారు. స్థానిక విద్యానగర్‌కు చెందిన ఆమె ఆర్థిక ఇబ్బందులు పడుతుండే విషయం తెలుసుకున్న యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బుర్రి రాజాయాదవ్ నియోజకవర్గంలోని యాదవ ప్రముఖులతో మాట్లాడి వారి ద్వారా సేకరించిన నగదును ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, యాదవ సంఘం నాయకులు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి

దయాంఖాన్‌పల్లెలో గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



దయాంఖాన్‌పల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందాయని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని శివపురం సచివాలయం పరిధిలోని దయాంఖాన్‌పల్లె పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దయాంఖాన్‌పల్లె, ఎస్సీ కాలనీ, నాగిరెడ్డిపల్లె, ముత్తరాయపల్లె, నడింపల్లె గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమన్నారు. అందుకే పార్టీలు, కుల, మతాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాలు అందేలే చూస్తున్నారన్నారు.

పంచాయతీలోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే లబ్ధిదారులు పథకాల గురించి అడిగితే మహిళలు, వృద్ధులు 'జగనన్న మాకు అన్నీ ఇస్తున్నారు. మేము సంతోషంగా ఉన్నాం, గతంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని పథకాలు ఇవ్వలేదు' అని ఎమ్మెల్యే ఎదుట చెప్పారు.

సమస్యల పరిష్కారానికి హామీ

కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు పలు సమస్యలు తీసుకొచ్చారు. ఎస్సీ కాలనీ స్మశానానికి దారి లేదని, తాగునీటి పథకం సక్రమంగా లేదని కాలనీ ప్రజలు ఎమ్మెల్యేకు చెప్పగా సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. నాగిరెడ్డిపల్లెలో పక్కా ఇళ్ల మంజూరు గురించి పలువురు అడుగగా.. మంజూరు చేయిస్తామని తెలిపారు. దయాంఖాన్‌పల్లెలో పలువురు భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అక్కడే ఉన్న తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి చెప్పి పరిష్కరించాలన్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని పూర్తి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి కోరగా, వెంటనే పూర్తి చేయించాలని పీఆర్ ఏఈ మధుసూదన్ బాబుకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ థామస్, వైస్ ఎంపీపీ యా.రఘురామిరెడ్డి, ఎంపీడీఓ కుళ్లయమ్మ, ఏఓ లక్ష్మిప్రసన్న, ఎంఈఓ పద్మలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్‌కుమార్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ ఏడీ గురివిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, సర్పంచ్‌లు బండి చెన్నమ్మ, అన్నలూరు శీను, కొండా భాస్కర్‌రెడ్డి, బండి మల్లేశ్వరరెడ్డి, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, మార్కెట్ రవి, ఎంపీటీసీ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఎంత వరకైనా చదివిస్తారు.. బాగా చదవడి

అనేక పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి చెందిన పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. దయాంఖాన్‌పల్లెలోని ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదవాలని.. సీఎం జగన్ మిమ్మల్ని ఎంత వరకు అయిన చదివిస్తారన్నారు. పాఠశాలలో సౌకర్యాల గురించి హెడ్ టీచర్ సుజాతను అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ దినోత్సవం



దివ్యాంగులకు సీపీ చైర్‌ను అందజేస్తున్న దృశ్యం

కలసపాడు : స్థానిక భవిత కేంద్రంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంకనగురివిరెడ్డి, మండల విద్యాశాఖాధికారి డి.పుల్లయ్యలు జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు వారు అందించిన మూడుచక్రాల బండ్లు, రోలెటర్స్, సీపీ చైర్స్‌లను దివ్యాంగ పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, కలసపాడు ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేర్సీమాలిని, కె.పాండు, ఐఈఆర్‌టీ బి.రాజారెడ్డి, ఎం.బాలరాజునాయక్, ఏఎస్ఓ వరదరాజు, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన

ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి



లబ్ధిదారులకు పింఛన్ పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. పింఛన్ పంపిణీ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ఎన్‌జీవో హోంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ.2750లు పెంచి మాటతప్పని ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో 39 లక్షల మందికి మాత్రమే పింఛన్లు ఇస్తుండేవారని, ప్రస్తుత ప్రభుత్వంలో 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు పింఛన్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బిజివేముల రమణమ్మ, జె డ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బుట్టినరసింహారెడ్డి, చిన్న సుబ్బారెడ్డి, మండల కన్వీనర్లు రామసుబ్బారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు కుప్పాలరమణ, రవికుమార్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ రామకృష్ణయ్య, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి జేసీబీ మంజూరు



బద్వేలు మున్సిపాలిటీకి మంజూరైన నూతన జేసీబీ

బద్వేలు అర్బన్ : బద్వేలు మున్సిపాలిటీకి నూతన జేసీబీ మంజూరైంది. మున్సిపాలిటీలో వివిధ అవసరాల కోసం జేసీబీ కొనుగోలు చేయాలని పాలకవర్గం యోచించింది. అందుకు మున్సిపల్ అధికారులు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.38 లక్షలు మంజూరు చేసి టెండర్లు పిలవగా నెల్లూరుకు చెందిన ఎంజీబ్రదర్స్ సంస్థ రూ.30.09 లక్షల తక్కువ ధరకు టెండర్ దక్కించుకుని బుధవారం జేసీబీని మున్సిపల్ అధికారులకు అప్పగించారు. త్వరలోనే జేసీబీని వాడుకలోకి తీసుకువస్తామని మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి వివిధ రకాల అవసరాల కోసం సొంత జేసీబీ లేక అద్దె ప్రాతిపదికన జేసీబీని వాడుకుంటుండేవారు. ఇప్పటికి మున్సిపాలిటీకి సొంత జేసీబీ మంజూరవడంతో పూడిక తీత పనులు, ముళ్ళపొదల తొలగింపు పనులు వేగవంతం కానున్నాయి.

ఫ్యాప్టో జిల్లా చైర్మన్‌గా విజయకుమార్



బద్వేలు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కడప జిల్లా చైర్మన్‌గా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కడపలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. బద్వేలుకు చెందిన విజయకుమార్ విద్యార్థి దశ నుండే విద్యార్థి నాయకుడిగా ఉంటూ పలు ఉద్యమాల్లో పాల్గొనడంతో పాటు ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహిస్తుండటంతో విజయకుమార్‌ను జిల్లా చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

అరటిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



కోడిగుడ్లపాడులో అరటిపంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి మైఖేల్‌రాజు

కాశినాయన : రైతులు అరటి పంటలో యజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి మైఖేల్‌రాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోడిగుడ్లపాడు, కొండ్రాజుపల్లె గ్రామాల్లోని ఉద్యాన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరటిలో ఎక్కువగా సిగటోగ ఆకుమచ్చ తెగులు వస్తుందన్నారు. దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. సమావేశంలో ఉద్యాన అధికారి శ్రీనివాసులరెడ్డి, హార్టికల్చర్ సహాయకుడు మహేష్, ఎఫ్‌పీఐ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, అరటి రైతులు, వలంటీర్లు పాల్గొన్నారు.

8న బ్రాహ్మణ సంఘం వార్షికోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వసంతపేటలోని పాత రాఘవేంద్ర స్వామి గుడిలో ఈనెల 8న ఉదయం 11 గంటలకు బ్రాహ్మణ సేవా సంఘం వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, రంజన్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలో భగవత్‌గీత పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం, బ్రహ్మశ్రీ తిప్పాబొట్ల వెంకట సుబ్బ అవధానుల సంస్మరణ సభ, మంత్రాలయంలోని వేదపాఠశాల అధ్యాపకుడు లక్ష్మీనారాయణ శర్మకు సన్మానం తదితర కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో బ్రాహ్మణులు పాల్గొనాలని కోరారు.

అంతర్ముఖ యోగంతోనే ఆనందం

పోరుమామిళ్ల : స్థానిక అమ్మవారిశాల కల్యాణ మండపంలో బుధవారం అంతర్ముఖ యోగాపై సత్య సాయి ధ్యానమండలి వ్యవస్థాపకులు భిక్షమయ్య గురూజీ అవగాహన కల్పించారు. ప్రకృతికి, సమాజానికి అత్యంత కీడు చేస్తున్నది మనిషేనన్నారు. కుటుంబవ్యవస్థ ఏర్పడ్డాక స్వార్థం పెరిగిందని, దాంతో సంపద కొరకు మానసిక శాంతి కోల్పోతున్నారన్నారు. అంతర్ముఖంగా ఆలోచించి, తన గురించి తాను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో తదితరులు పాల్గొన్నారు.

నివాళి

బద్వేలు అర్బన్ : స్థానిక సుమిత్రానగర్‌కు చెందిన రిటైర్డ్ డీసీసీ బ్యాంకు మేనేజర్ ఇమ్మరాజు లారెన్స్‌క్రిస్టఫర్ మంగళవారం రాత్రి మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ బుధవారం రాత్రి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చారు.

9న వాహనాల వేలం

మైదుకూరు : వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను మైదుకూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో ఈనెల 9న వేలం వేస్తున్నట్లు కడప ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మోటార్ సైకిళ్లను బద్వేలు ఎంవీఐ నిర్ణయించిన ధర కంటే ఎక్కువ పాట పాడి వాహనాలను సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి వాహనంపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

ప్రజలపై దాడులు చేయడమే టీడీపీ నాయకుల లక్ష్యం

ప్రొద్దుటూరు : నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో పాటు ఆయన వర్గీయులు నిత్యం ప్రజలపై దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం సాయంత్రం వారు విలేకరులతో మాట్లాడుతూ రేవనూరు కిశోర్, ఆయన తల్లి నాగమ్మలపై ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అనుచరుడైన ముదిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి దాడి చేసినట్లు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిందన్నారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిపై అభిమానంతో కిశోర్ తేనీటి విందుకు ఆహ్వానించాడన్న కక్షతో తన స్థలం నుంచి నీటి ప్లాంట్‌ను ఖాళీ చేయాలని దాడి చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రజలపై దాడులు మానుకోవాలని, లేదంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. రేవనూరు కిశోర్ మాట్లాడుతూ తాను ఐదేళ్ల వరకు ఖాళీ చేయనని పేర్కొన్నారు.

దివ్యాంగుల స్థలాలకు రక్షణ కల్పించాలని వినతి

ప్రొద్దుటూరు : అమృతానగర్ దివ్యాంగుల స్థలాలకు రక్షణ కల్పించాలని ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల, వయోవృద్ధుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, వై.చలపతిరావు బుధవారం తహసీల్దార్ నజీర్ అహ్మద్‌కు వినతి పత్రం ఇచ్చారు. బాధితులు ప్రొద్దుటూరు బావమ్మ, షేక్ బీబీలతో కలసి వారు తహసీల్దార్‌కు తమ సమస్యను విన్నవించారు. అమృతానగర్‌లో 2017లో ఇంటి పట్టాలు ఇచ్చిన వారికి మీనాపురం జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు చూపించాలని తహసీల్దార్ వీఆర్‌ఓకు సూచించారు. ఎవరైనా దివ్యాంగుల స్థలాలను ఆక్రమిస్తే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

వైఎస్సార్ రైతు భరోసాతో మేలు

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వ్యవసాయ ప్రాముఖ్యతను గుర్తించి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ప్రత్యేకంగా రైతులకు వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే బుధవారం సాయంత్రం తాళ్లమాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందించి సంక్షేమ పథకాలను వివరించారు. తమ ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందనేదానికి ఇదే ఉదాహరణ అని తెలిపారు. చేనేత కార్మికులకు వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఏటా రూ.24వేలు మంజూరు చేస్తున్నారన్నారు. ఎస్సీ కాలనీలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని, రజకుల కాలనీలో సిమెంటు రోడ్డు వేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎంపీపీ శేఖర్ యాదవ్, సర్పంచ్ మాచిరెడ్డి కొండారెడ్డి, ఉపసర్పంచ్ మాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి కొర్రపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

రాజుపాళెం : మండలంలోని కొర్రపాడు గ్రామంలో గురువారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వస్తున్నారని, మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరు కావాలని కోరారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



రోడ్డు, డ్రైనేజీ కాలువ పనులకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : స్థానికుల అవసరాలను గుర్తించి రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన 35వ వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజీ తీరు అభినందనీయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. గాంధీ రోడ్డులోని పోసిన కాంపౌండ్‌లో రూ.20లక్షలతో మంజూరు చేసిన సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు భీమునిపల్లి నాగరాజు, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, కౌన్సిలర్ పిట్టా బాలాజీ, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, డాక్టర్లు శివరామ్, చప్పిడి మధుసూదన్‌రెడ్డితోపాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

3, 5 వార్డులకు ఇన్‌చార్జిల నియామకం

మున్సిపాలిటీ పరిధిలోని 3, 5వ వార్డులకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జిలను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి నియమించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మూడో వార్డు ఇన్‌చార్జిగా సుధాకృష్ణా రెడ్డిని, ఐదో వార్డు ఇన్‌చార్జిగా కామిశెట్టి తేజను నియమించారు. ఈ వార్డులకు సంబంధించి కన్వీనర్లతోపాటు గృహ సారథులను నియమించే బాధ్యతను వీరికి అప్పగించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ



ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు : ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని వైఎస్సార్‌సీపీ బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ అన్నారు. బుధవారం పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలోని నర్సింగ్‌పల్లె, కమ్మకవారిపల్లెలో ఆమె గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేసి ప్రభుత్వ పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలతో ఒక్కో ఇంటికి రూ.లక్షల్లో మేలు చేకూరిందన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సహకారం ఎనలేనిదన్నారు. వ్యవసాయానికి సాగు నీరు అందించేందుకు బ్రహ్మంసాగర్ పెండింగ్ పనుల పూర్తికి నిధులు మంజూరు చేశారని ఆమె తెలిపారు. జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఉప మండలాధ్యక్షుడు సీఎం బాషా, చెన్ను రాజశేఖర్, కో అప్షన్ సభ్యులు అల్లా, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి, నాయకులు అల్లా, కలవకూరి రమణ, వసంతరాయలు, రాళ్లపల్లి రవి, హబీబ్, చిత్తా గిరిప్రణీత్‌రెడ్డి, రుద్రవరం ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల అందజేత

పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ రవి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ 40 మంది వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు అందజేసి మాట్లాడారు. రూ.వెయ్యి ఉన్న పింఛన్‌ను ప్రస్తుతం రూ.2750కి చేర్చి పేదలకు అండగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారన్నారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారుల సంతోషాన్ని చూస్తే చాలా ఆనందం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ సాయికుమార్

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు పోవాలని ఇన్‌స్పైరి టీచర్ అండ్ బెస్ట్ ట్రైనర్ ప్రొఫెసర్ ఎంఎల్ సాయికుమార్ తెలిపారు. స్థానిక సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజిలో బుధవారం డిప్లమో, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇన్‌సైట్ టాక్ ఆన్ గోల్ సెట్టింగ్ అనే అంశంపై మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దీర్ఘకాలిక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళిక ప్రకారం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెట్ వీరకల్యాణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నిస్సహాయకులకు దుస్తుల పంపిణీ

ప్రొద్దుటూరు : పట్టణంలోని యాచకులకు, నిస్సహాయకులకు, వృద్ధులకు ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం చీరలు, జాకెట్లు పంపిణీ చేశారు. నరాల శ్రీనివాసులరెడ్డి తన తల్లి పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రాణదాత సేవా సమితి కార్యదర్శి రాజు తెలిపారు. నారాయణ రెడ్డి, రమేష్, జనసేన, రాజు, న్యాయవాది సుమంత్ కుమార్ పాల్గొన్నారు.